చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం

జయేందర్

కందుకూరు. ఏప్రిల్ 1 : చేవెళ్ల గడ్డపై గులాబీ జెండాను ఎగురవేస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో ఎంపీలుగా ఎన్నికై గుర్తింపు తెచ్చుకున్న తర్వాత పార్టీలు మారిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పాలని కోరారు. సోమవారం ఆయన మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి లకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ప్రజలకు ఎంతో సేవ చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. మూడో సారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని కోరారు. ప్రజల అండ ఉన్నంతర వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని, ఎంత మంది ద్రోహం చేసిన నష్టం లేదని చెప్పారు. కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగట్టి బీఆర్ఎస్ పార్టీ వైపు ప్రజలు ఉండటానికి కృషి చేస్తామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేసీఆర్ వెంట ఉన్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతామని హెచ్చారించారు.

సమస్యలు పరిష్కరిస్తాం

ముషీరాబాద్: రాంనగర్ డివిజన్ దాయర మార్కెట్‌లో సోమవారం జలమండలి మేనేజర్ శివసాయి, మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్ పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకుడి ఫిర్యాదు మేరకు బస్తీలో పర్యటించి వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని మేనేజర్ తెలిపారు. వేసవిలో నీటికొరత రాకుండా చూడాలని కల్పనాయాదవ్ సూచించారు.

రూ. 281కోట్ల పన్ను వసూలు

- టార్గెట్ రూ. 320.93 కోట్లు
- బకాయిలు రూ. 39.64 కోట్లు
- పన్ను వసూళ్ల శాతం 87.65

ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయం

ఎల్బీనగర్ , ఏప్రిల్ 1: జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోన్ పరిధిలో రూ. 281. 29 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లు చేశారు. ఎల్బీనగర్ జోన్ ఆస్తి పన్ను వసూళ్ల లక్ష్యం రూ. 320.93 కోట్లు కాగా పన్ను వసూళ్లు 87.65 శాతం వసూళ్లు చేశారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని హయత్ నగర్ సర్కిల్ మాత్రం వంద శాతం పన్ను వసూళ్లు చేసింది. జోన్ పరిధిలో లక్ష్యం కంటే మరో రూ 39.64 కోట్లు వెనుకఉంది. మొత్తంగా ఎల్బీనగర్ జోన్ పరంగా చూస్తే ఐదు సర్కిళ్లలో నాలుగు సర్కిళ్లు లక్ష్యాన్ని చేరుకోలేదు. హయత్‌నగర్ సర్కిల్ వారు మాత్రం లక్ష్యం కంటే మరో రూ. 45 లక్షలు అధికంగా వసూళ్లు చేశారు. హయత్‌నగర్ సర్కిల్ లక్ష్యం రూ. 74.01 కోట్లు కాగా 74.46 కోట్లు వసూళ్లు చేశారు. ఇక లక్ష్యం కంటే కాప్రా సర్కిల్ పరిధిలో మరో రూ. 7.02 కోట్లు, ఉప్పల్ సర్కిల్‌లో రూ. 6.19 కోట్లు, ఎల్బీనగర్ సర్కిల్‌లో రరూ. 11.96 కోట్లు, సరూర్ నగర్ సర్కిల్‌లో రూ. 14.92 కోట్లు బకాయిలు మిగిలిపోయాయి.

90 శాతం రాయితీని వినియోగించుకోవాలి

మలక్‌పేట, ఏప్రిల్ 1: ఆస్తిపన్ను బకాయిదారులు 2022-23 సంవత్సరానికి సం బంధించి కేవలం పది శాతం రుసుంతో వన్‌టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలను చెల్లించవచ్చునని సౌత్‌జోన్ సర్కిల్-6 డిప్యూటీ కమిషనర్ జయంత్ ఓప్రకటనలో తెలిపారు. మలక్‌పేట సర్కిల్ ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బకాయిలను క్లియర్ చేసుకోవాలని సూచించారు. 90 శాతం రుసు ంను మాఫీచేస్తూ ప్రభుత్వం తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నంబర్ 101 ను విడుదల చేయటం జరిగిందని, దాని ప్రకారం కేవలం పది శాతం అపరాధ రుసుంతో బకాయిలను క్లియర్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఆస్తిపన్ను చెల్లింపులకు ఇదే చివరి అవకాశంగా ఈ రాయితీని ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. గృహ, వాణిజ్య వినియోగదారులు ఈ సదావకాశాన్నిసద్వినియోగపరుచుకోవాలని డీసీ జయంత్ కోరారు.

ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ప్రేమ్ కుమార్ గుప్త గెలుపు

బడంగ్‌పేట, ఏప్రిల్1: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్యవైశ్యుల ఓట్లు 2015 ఓట్లు ఉన్నాయి. ఆర్యవైశ్య సంఘం ఎన్నికలలో రెండు ప్యానల్‌గా పోటీ చేశారు. శ్రీనివాస్ గుప్త ఒక ప్యానల్, ప్రేమ్ కుమార్ గుప్త మరో ప్యానలో పోటీ పడ్డారు. ఇద్దరు మల్టీకలర్ ఎన్నికల కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ నెల మార్చి31న ఎన్నికల తేదీని నిర్ణయించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 వరకు మీర్‌పేట చౌరస్తాలో ఉన్న టీఆర్ఆర్ కళాశాలలో ఎన్నికలు నిర్వహించారు. ఆరు గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కమిటీ వేశారు. 2015 ఓట్లకు గాను 1589ఓట్లు పోలయ్యాయి. ప్రేమ్ కుమార్ గుప్తకు 885 ఓట్లు రాగా,శ్రీనివాస్ గుప్తకు 691 ఓట్లు వచ్చాయి. 194 ఓట్లతో ప్రేమ్ కుమార్ గుప్త గెలిచినట్లు ప్రకటించారు. దీంతో రెండు వర్గాల మధ్యన తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలు దాడులు చేసుకున్నారు. విజయం సాధించిన మంచన ప్రేమ్ కుమార్ గుప్త వర్గీయులు భారీ ర్యాలీ నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎన్నికల అధికారులుగా కిరణ్ కుమార్ గుప్త, బాలాపూర్ మండల ఆర్యవైశ్యం సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.


విజయం సాధించిన ప్రేమ్ కుమార్ గుప్తతో ఆర్యవైశ్య సంఘం నాయకులు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

చంపాపేట చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి

చంపాపేట, ఏప్రిల్1: తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమనీ చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మానవత దృక్పథంతో ప్రజల దాహార్థిని తీర్చేందుకు చంపాపేటకు చెందిన బైగళ్ల రవీందర్ కొన్నేళ్లుగా చంపాపేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం పక్కన ప్రతి సంవత్సరం వారి తల్లిదండ్రులు దివంగత బైగళ్ల బాబయ్య పొన్నమ్మ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నాడు అని తెలిపారు. సోమవారం చలివేంద్రాన్ని మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్లు బాలమణి, రాంచందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ...బైగళ్ల రవీందర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ప్రతి వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బైగళ్ల అశోక్, జగదీశ్వర్, ఈశ్వర్, సహదేవ్, మాతంగి యాదగిరి, వేణు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ పంచాయతీని సందర్శించిన ఎంపీడీవో

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సరిత

కందుకూరు. ఏప్రిల్ 1 : మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత మండల పరిధిలోని కొత్తగూడ గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. తాగునీరు. ఇంటి పన్నుల వసూళ్లు తదితర విషయాలను పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోటుపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. వన నర్సరీ, డంపింగ్ యార్డు, శ్మశాన వాటికతో పల్లె ప్రగతి అభివృద్ధి పనులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శికి సూచనలను చేశారు. పన్నుల వసూళ్ల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కార్యదర్శులు కృషి చేయాలని సూచించారు.

పీవీకి భారతరత్న తెలుగువారికి గర్వకారణం

పీవీ నరసింహారావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న సేవాసమితి సభ్యులు

ఆర్కేపురం, ఏప్రిల్ 1 : పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం తెలుగువారికి ఎంతో గర్వకారణమని శోభన్‌బాబు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పీవీ శేషంధర్‌రావు అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని అందజేసిన సందర్భంగా అల్కాపురి లోని పీవీ నరసింహారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ప్రసాద్, పగడాల శ్రీశైలం, డాల్లీ, రవితేజ, సాయి తదితరులు పాల్గొన్నారు.

పజ్జన్నకు పెరుగుతున్న మద్దతు

ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్

అంబర్‌పేట, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదివారం రాత్రి అంబర్‌పేట డివిజన్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో జోష్ పెంచిం ది. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో మా జీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్‌తో పాటు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డివిజన్‌లోని ప్రేమ్‌నగర్‌లో కేటీఆర్ ఇంటింటికెళ్లి అభ్యర్థి పద్మారావును పరిచయం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. 24 గంటలు అందుబాటులో ఉంటాడని చెప్పారు. బస్తీలో ఇంటింటికీ వెళ్తుంటే స్థానికులు సాదరంగా ఆహ్వానించి హారతులు పట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకొని ఆప్యాయంగా పలకరించారు. యువత, మహిళలు, చిన్నారులు కేటీఆర్‌తో సెల్ఫీలు, ఫొటోలు దిగారు. ఓపికతో ప్రతి ఇంటికీ తిరిగి ప్రచారం చేశారు. కేటీఆర్ చేసిన ప్రచారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిం ది. కేటీఆర్ గంటల తరబడి అభ్యర్థి తరపున ప్రతి ఇంటి తలుపును తట్టి ప్రచారం చేసిన తీరును స్వయంగా చూసిన పార్టీ కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పరిస్థితిని తలుచుకున్నారు. పార్టీ అభ్యర్థి గెలుపుకోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని చర్చించుకుంటున్నారు. కేటీఆర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రచారంలో పాల్గొనడం కూడా మంచి ప్లస్‌గా మారింది. కార్యకర్తలు చురుగ్గా పని చేసేందుకు కేటీఆర్ పర్యటన చాలా ఉపయోగపడిందన్నారు.

మిస్టర్ టీ హోటల్స్ యజమానిపై కత్తితో దాడి

మన్సూరాబాద్, ఏప్రిల్ 1: మిస్టర్ టీ హోటల్స్ యజమానిపై కత్తితో దాడికి పాల్పడిన కేసులో ముగ్గురిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్‌కు చెందిన నవీన్‌రెడ్డి మిస్టర్ టీ ఫ్రాంచైజ్ యజమాని. ఇతరులు మిస్టర్ టీ పేరుతో టీ సెంటర్‌లు పెట్టుకునేందుకు నవీన్‌రెడ్డికి డబ్బులు చెల్లించి ఫ్రాంచైజ్‌లు పొందుతారు. ఈ క్రమంలో వనస్థలిపురానికి చెందిన రామ్‌కుమార్‌గౌడ్ అలియాస్ రాముగౌడ్ మిస్టర్‌టీ హోటల్‌ను సూర్యాపేటలో పెట్టుకునేందుకు నవీన్‌రెడ్డితో ఒప్పందం చేసుకొని, నవీన్‌రెడ్డికి 2022లో రూ. 3.80 లక్షలు చెల్లించాడు. డబ్బులు తీసుకున్న నవీన్‌రెడ్డి సూర్యాపేటలో మిస్టర్ టీ హోటల్ ఫ్రాంచైజ్‌ను ఏర్పాటు చేయకపోవడంతో తన డబ్బులు ఇవ్వాలని రామ్‌కుమార్‌గౌడ్ కోరాడు. డబ్బులు ఇస్తానంటూ తిప్పుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో విసుగు చెందిన రామ్‌కుమార్‌గౌడ్ సోమవారం తన బావమర్ది ప్రశాంత్‌తో పాటు అదే గ్రామానికి చెందిన రవితేజతో కలిసి నవీన్ రెడ్డి వద్దకు వచ్చాడు. అతడిని డబ్బులు అడగగా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి, తన భార్య శ్రీదేవితో కలిసి కారులో వెళ్లేందుకు నవీన్‌రెడ్డి ప్రయత్నించాడు. దీంతో ఆగ్రహం చెందిన రామ్‌కుమార్ డబ్బులు ఇచ్చి వెళ్లమన్నాడు. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగి... సహనం కోల్పోయిన రామ్‌కుమార్ గౌడ్ బావమర్ది ప్రశాంత్ పక్కనే ఉన్న జ్యూస్ సెంటర్‌లోని కత్తి తీసుకువచ్చి నవీన్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో నవీన్‌రెడ్డి ఎడమ చేతి లిటిల్ ఫింగర్‌కుఫింగర్‌కు గాయమైంది. శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రామ్‌కుమార్‌గౌడ్, ప్రశాంత్, రవితేజపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలి

కాచిగూడ: పేదల కోసం మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. సోమవారం కాచిగూడలో డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు హాజరై మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు.

ఆస్తిపన్ను వసూలు 107 శాతం

అంబర్‌పేట సర్కిల్‌లో రికార్డు

అంబర్‌పేట, ఏప్రిల్ 1 : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24)లో జీహెచ్ఎంసీ అంబర్‌పేట సర్కిల్ ఆస్తిపన్ను వసూలులో రికార్డు బ్రేక్ చేసింది. 100 శాతం పన్ను వసూలు చేయాల్సి ఉం డ గా 107 శాతం వసూలైంది. సర్కిల్ డీసీ మారుతీదివాకర్ నేతృత్వంలో ఏఎంసీలు, టీసీలు, బీసీలు సమష్టిగా కృషి చేసి పన్ను వసూళ్ల టార్గెట్‌ను దాటారు. గతంలో 80 నుంచి 90 శాతం పన్ను వసూలయ్యేది. ఈసారి టా ర్గెట్ రూ. 53.65 కోట్లు వసూ లు చేయాల్సి ఉం డగా రూ.55.90 కోట్లు వసూలైంది. అంటే 107 శాతం వసూలైంది.

వీరజవాన్ రామకృష్ణ చిరస్మరణీయుడు

కవాడిగూడ, ఏప్రిల్ 1 : దేశ రక్షణకు ప్రాణాలర్పించిన వీర జవాన్ నెల్లి రామకృష్ణముదిరాజ్ చిరస్మరణీయుడని అఖిల భారత ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొట్లకాయల వెంకటేశ్ ముదిరాజ్ అన్నారు. రామకృష్ణ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.సరిహద్దులో దేశం కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన రామకృష్ణ కుటుంబానికి మనోధైర్యం కలుగాలని దేవుడిని ప్రార్థించారు.

పనులు సకాలంలో పూర్తి కావాలి

అంబర్‌పేట, ఏప్రిల్ 1 : గాంధీనగర్ లంకకు వెళ్లే రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయాలని నల్లకుంట కార్పొరేటర్ అమృత అన్నారు. ఎన్ఎన్‌డీపీ పనులు చేసే జీహెచ్ఎంసీ, వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్ల మధ్య సమన్వయ లోపంతోనే ఆలస్యం అవుతుందన్నారు. గాంధీనగర్ లంకకు వెళ్లే రహదారి, నాలా బాక్స్ పనులను సోమవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. నాయకులు మధుసూదన్‌యాదవ్, దేవేందర్, మోహన్ ప్రసా ద్, సతీశ్, రమణానాయుడు, రమేశ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

శ్రీరామ్‌నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, ఏప్రిల్ 1: కాప్రాడివిజన్ శ్రీరామ్ నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం శ్రీరామ్‌నగర్‌లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.. సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని త్వరగా పూర్తిచేస్తానని కాలనీవాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారయణ, కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, జగ్గారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రచయిత కపర్దీశ్వర్‌కు ఎక్సలెన్సీ అవార్డు

రామంతాపూర్, ఏప్రిల్ 1 : రామంతాపూర్ బాలభారతి స్కూల్ కరస్పాండెంట్ ఎన్ . కపర్దీశ్వర్‌కు స్ఫూర్తి ఎక్సలెన్సీ అవార్డును ఇచ్చి స్ఫూర్తి మహిళాడిగ్రీ కళాశాల వాగ్దేవి డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ఆయనను జ్ఞాపికను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రతినిధుల చైర్మన్ రాపర్తి సురేశ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాకారులకు, సామాజిక స్ఫూర్తి ఎక్సలెన్సీ అవార్డు ఇస్తున్నామన్నారు. ప్రముఖ కవి, సామాజిక వేత్త,రచయిత విశ్రాంత ఉద్యోగిగా పనిచేసిన కపర్దీశ్వర్‌కు ఈ అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్ర తినిధులు నాగమణి, నాగలక్ష్మి, సుశీల, పద్మజ, మాధవి సుచిత్ర,సరస్వతి పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలి

జిజ్ఞాస-2024 ఆవిష్కరణల బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్‌డీవో ఎఎస్ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ శంకరి

సైదాబాద్, ఏప్రిల్ 1 : విద్యార్థులు సృజనాత్మక సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించే ఆవిష్కరణలకు ప్రాముఖ్యత ఇవ్వాలని డీఆర్‌డీవో ఏఎస్ఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ శంకరి అన్నారు. సోమవారం సైదాబాద్ వినయ్‌నగర్ కాలనీలోని బోజిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కాలేజ్‌లో రెండు రోజులపాటు జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక ''జిజ్ఞాస-2023'' ఉత్సవ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం, నూతన ఆవిష్కరణల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మొదటి రోజు ఇన్నోటాక్స్ వంటి ఈవెంట్లతో సందడిగా కనిపించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్, భోపాల్‌తోపాటు వివిధ రాష్ట్రాల నుంచి 1,073 ఔత్సాహిక విద్యార్థులు పాల్గొనటంతో జిజ్ఞాస-2024కు విశేష స్పందన లభించింది. అత్యాధునిక ప్రాజెక్టులు, మైండ్ మేజ్, ఛాలెంజ్ టెస్టింగ్ ప్రాబ్లమ్స్-సాల్వింగ్ సామర్థ్యం, పోస్టర్, పేపర్ ఎగ్జిబిట్స్ ఏర్పాటు చేసి తమ సామర్థ్యాన్ని కనబర్చారు. సాంకేతిక ఔత్సాహికులు విజన్ వాయిస్ ద్వారా పలు అంశాలపై చర్చలను నిర్వహించారు. భోజిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ ప్రొఫెసర్ సుధ, సీవోవో డాక్టర్ సుజాత గంగాధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ గ్రేసీ శైలశ్రీ, హెచ్ఎం మాధవన్ పాల్గొన్నారు.

బీసీలపై వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి

ఆర్.కృష్ణయ్య

అభివాదం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య

కాచిగూడ, ఏప్రిల్ 1: మోదీ ప్రభుత్వం బీసీలపై వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలోని అభినందన్ హోటల్‌లో బీసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. 2021లో జనాభా లెక్కల్లో బీసీ కులాల వారిగా లెక్కలు సేకరించాలని సూచించారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్, నీల వెంకటేశ్, నందగోపాల్, సుధాకర్, వేముల రామకృష్ణ, ఉదయ్, అనంతయ్య, రాజ్‌కుమార్, పృథ్వీగౌడ్,రాందేవ్ మోదీ, లింగయ్య, నిఖిల్, రాణిరెడ్డి, సతీశ్, చంద్రశేఖర్, కమల్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

మన్సూరాబాద్, ఏప్రిల్ 1: నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడలో నూతనంగా నిర్మిస్తున్న వేంకటేశ్వర ఆలయ మందిరం భూమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో దేవాలయాలు ఉండటం ద్వారా ఆధ్యాత్మికమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి, చెరుకు జంగయ్యగౌడ్, తూర్పాటి కృష్ణ, తూర్పాటి సుదర్శన్, సుర్వి రాజుగౌడ్, ధన్‌రాజ్, శంకరయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్, నాయకులు అనంతుల రాజిరెడ్డి, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గం అభివృద్ధికి కృషి

వనస్థలిపురం, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆశీర్వదించాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కోరారు. సోమవారం రాత్రి బీఎన్‌రెడ్డినగర్ నుంచి నందనవనం వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. . ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రావుల వెంకటేశ్వరరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఆర్కేపురం, ఏప్రిల్ 1 : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.కె.మహ్మద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తీగల కృష్ణారెడ్డి, అనితారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేవిధంగా కృషి చేసిందన్నారు. శైలజా రెడ్డి, ఎల్లన్న,